క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రిని హెచ్ఎంకు అందిస్తున్న కెనరా బ్యాంక్ మేనేజర్

రుద్రవరం: స్థానిక కన్యకా పరమేశ్వరి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రుద్రవరంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ లింగమయ్య క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ దాదాపు రూ.25వేల విలువ జేసే క్రికెట్, క్యారం బోర్డు, బాలికలకు రింగులు వంటి క్రీడా సామగ్రిని హెచ్ఎం సుబ్బరాయుడుకు అందజేశామని చెప్పారు.

ముగిసిన ఆశ్రమ వార్షికోత్సవం



హోమగుండానికి పూర్ణాహుతి ద్రవ్యాలు సమర్పిస్తున్న భక్తులు

ఉయ్యాలవాడ : స్థానిక కుందూనది ఒడ్డున వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆశ్రమంలో మూడు రోజులుగా జరుగుతున్న ఆశ్రమ వార్షికోత్సవ ఏక విశ్రాంత వేడుకలు మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. స్వామి ఆత్మావిద్యానంద మాతాజీ, స్వరూపానంద మాతాజీ పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. వేడుకల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు మహనందీశ్వరరెడ్డి, బుడ్డా విశ్వనాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సులపై అవగాహన అవసరం

గోస్పాడు: వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎంఈఓ అబ్దుల్ కరీం తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్‌లో వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు 12 రోజులపాటు ఇంటర్న్‌షిప్‌పై శిక్షణ ఇచ్చామని చెప్పారు.



ఎంపీ పోచా, రాజగోపాల్‌రెడ్డితో కలిసి నామినేషన్ కేంద్రంలోకి వెళ్తున్న శిల్పా



హారతినిస్తున్న ఎమ్మెల్యే సతీమణి నాగిని రెడ్డి, పక్కన శిల్పా మోహన్‌రెడ్డి

ప్రజాభిమానం తరలిరాగా..

- నిరాడంబరంగా శిల్పా రవి నామినేషన్
- వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సందడి
- ఎంపీ పోచా, మల్కిరెడ్డితో కలిసి నామినేషన్ పత్రాలు జేసీకి అందజేత



శిల్పా నివాసం వద్ద పార్టీ శ్రేణుల కోలాహలం

బొమ్మలసత్రం: నంద్యాల అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మంగళవారం నిరాడంబరంగా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. నామినేషన్‌కు ముందు తన నివాసంలో తల్లిదండ్రులు మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. శిల్పా రవి నివాసానికి చేరుకున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలకమండలి సభ్యుడు మలికిరెడ్డి రాజాగోపాల్‌రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, ఏపీ పీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ నౌమన్, మైనారిటీ నాయకుడు హబీబుల్లా, నాయకులు ప్రతాప్‌రెడ్డి, మిద్దె శివరాం, నెరవాటి సత్యనారాయణ, విజయశేఖర్‌రెడ్డి తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. నామినేషన్ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఉదయం నుంచే శిల్పా నివాసం వద్ద సందడి నెలకొంది. భారీ గజమాలలతో రవిని సన్మానించి, టపాకాయలు పేల్చారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవి కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేస్తూ తహసీల్దార్ కార్యాలయం చేరుకుని నంద్యాల అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నామినేషన్‌కు తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజల ఆశీర్వాదం తనపై మెండుగా ఉందన్నారు. ఈ ఐదేళ్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 92 వేలకు పైగా గృహాలను సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించామని చెప్పారు. నియోజకవర్గంతో పాటు జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, మరో అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే మోడల్ పట్టణంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అవంతికారెడ్డి

ఆళ్లగడ్డ: ఎన్నికల్లో ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పాలని గంగుల అవంతి పిలుపునిచ్చారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా మంగళవారం రూరల్ మండలం బత్తలూరు సచివాలయ పరిధిలోని బృందావనంలో ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి ఉన్నారు.

దొర్నిపాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాయని అవంతికారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని భాగ్యనగరం, కొండాపురం గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు మోహన్‌నాయుడు,చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ మాధవీలత, నాయకులు శివరామిరెడ్డి, వీరగంధం రత్నబాబు, బ్రహ్మయ్య, డీలర్ శివుడు, శ్రీనివాసరెడ్డి, ఆనందరావు, సుభాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బత్తుల కృష్ణయ్య, శాంతయ్య, చిన్నమద్దిలేటి, పల్లె శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి

బొమ్మలసత్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో అందజేసిన నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాలు మెరుగుపడ్డాయని ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి సతీమణి నాగిని రవిసింగారెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 19 వవార్డు పాన్నాపురంలో పార్టీ ఇన్‌చార్జ్ శ్రీరాములుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నాగేశ్వర్‌రెడ్డి, మధుగౌడ్ మద్దిలేటి, కృష్ణ, లక్ష్మిదేవి, ఖాజా, శ్రీనివాసులు, సుంకన్న, బోడెన్న పాల్గొన్నారు.





శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



శిల్పా మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీలో చేరిన నాయకులు



మాజీ మంత్రి శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన 36వ వార్డు టీడీపీ నాయకులు



యువకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి

బొమ్మలసత్రం: స్థానిక శిల్పా నివాసంలో 3వ వవార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఖాజాబాబాతో పాటు 100 కుటుంబాలు శిల్పా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షాహిద్, బాషా, మహమ్మద్, ఫరూక్, ఆరిఫ్, రెహమాన్, అలీ, బాషాభాయ్, సమీర్ ఉన్నారు. అలాగే.. 5వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఇర్ఫాన్, మహబూబ్‌సా, సోహెల్, ఆసిఫ్, మాబాషా, మునీర్, హుసేన్, ఉమర్, ఆఫ్రిద్, వలితో పాటు వంద కుటుంబాలు, దేవనగర్ వీధికి చెందిన టీడీపీ నాయకులు ఖాజా, షేక్షావలి, ఖాజా, హుసేన్, షాషావలి, మల్లి, మున్ఆఫ్‌బేషం, నూరి, నూరిసేష్మాలతో పాటు 150 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి.

➡ పట్టణంలోని 3వ వార్డులో టీడీపీ నాయకుడు ఆదిల్ బాషా, ఖాజాబాబాతో పాటు వంద మంది అనుచరులు.. కౌన్సిలర్లు సమ్మద్,బషీద్, కరాటే మాబాషా ఆధ్వర్యంలో, 5వ వార్డులో కౌన్సిలర్ హరీఫ్ నాయక్ ఆధ్వర్యంలో టీడీపీ యూత్ సభ్యులు ఇర్ఫాన్, మహబూబ్‌సా, సోహెల్ ,ఆసిఫ్ ,మా బాషా, మునీర్ ,హుసేన్, ఉమర్, అఫ్రిదీ, వలితో పాటు దాదాపు 200 మంది, 26వ వార్డు దేవనగర్‌కు చెందిన టీడీపీ నాయకులు ఖాజా, షేక్షావలి, ఖాజా హుసేన్, షాషావలి, మల్లి, మునాఫ్ బేగం, నూరి, నూరి సేష్మా కుటుంబ సభ్యులు దాదాపు 150 మంది శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

➡ పట్టణంలోని ఫరూక్‌నగర్‌కు చెందిన సీఎంఎస్‌ఈ డైరెక్టర్ కలాంబాషా, అలీచాంద్ బాషా ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎండీ షరీఫ్, షేక్ అబ్దుల్లా, రసూల్, రజాక్‌మియా, షేక్ మహబూబ్‌బాషా, ఖయూమ్, సద్దాం, అఫ్సర్, ఖాజా, ఆసిద్, మనజీర్, మోహిద్‌లతో పాటు వంద కుటుంబాలు శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి.

➡ **36వ వార్డు నుంచి..**

పట్టణంలోని 36వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, జయప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మధు, రాము,శ్రీరాములు, జయరాముడు, జక్కలు, రామమద్దిలేటి, మధుకుమార్, నరసయ్య, శ్రీను, మద్దిలేటితో కలిసి దాదాపు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.